

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి వెంకట్రామిరెడ్డినగర్‌ను ఆనుకుని ఉన్న హెచ్‌ఎంటీ స్థలంలో డంపింగ్

ప్రభుత్వ స్థలాలు.. డంపింగ్ కేంద్రాలు!



సంజయ్‌గాంధీనగర్ హిందూ శ్మశాన వాటికను ఆనుకుని హెచ్‌ఎంటీ స్థలంలో ఇలా..

ఖాళీ స్థలాల్లో భవన వ్యర్థాల పారబోత



గాంధీనగర్ పారిశ్రామికవాడ నుంచి కూకట్‌పల్లికి వెళ్లే మార్గంలో ఐడీపీఎల్ స్థలంలో గుట్టలుగా డెబ్రిస్

- సీడీపీ కేంద్రానికి తరలించడం ఖర్చుతో కూడుకున్న పని
- లారీ, ట్రాక్టర్లలో రాత్రి సమయాల్లో తీసుకొచ్చి డంపింగ్
- కట్టడి చేయడంలో అధికారులు విఫలం

రంగారెడ్డినగర్: జంట సర్కిళ్ల పరిధిలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలు భవన వ్యర్థాలకు నిలయాలుగా మారుతున్నాయి. పాత భవనాలను కూల్చే సమయంలో, వాటిని రీమోడలింగ్ చేసే క్రమంలో వెలువడే డెబ్రిస్‌లను భవన యజమానులు గాజులరామారం పరిధిలో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ ప్లాంట్ (సీడీపీ)కు తరలించాల్సి ఉంటుంది. అయితే ఇది ఖర్చుతో కూడకున్నది కావడంతో భవన వ్యర్థాలను తరలించే మాఫియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో రాత్రికి రాత్రి సదరు వ్యర్థాలు ట్రాక్టర్లు, లారీలలో నింపుకుని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో డంప్ చేస్తున్నారు.

రాంకీ ప్లాంట్‌లో టన్నుకు రూ.450..

గాజులరామారంలో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ ప్లాంట్‌కు తరలించాలంటే టన్ను వ్యర్థాలకు రవాణా, ప్రాసెసింగ్ చార్జీలకు రూ.450 వరకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే చిన్న భవనాన్ని కూల్చినా 20 టన్నుల వరకు వ్యర్థాలు వెలువడతాయి. దీంతో ఇది ఖర్చుతో కూడుకున్నదది కావడంతో డంపింగ్ మాఫియాను ఆశ్రయిస్తూ వారికి ట్రిప్‌కు రూ.500 నుంచి వెయ్యి రూపాయలు చెల్లించి డెబ్రిస్‌ను వదిలించుకుంటున్నారు.

డెబ్రిస్ డంపింగ్‌పై నిఘా ఎక్కడ..

ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో డెబ్రిస్ డంపింగ్‌ను కట్టడి చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. వీటిపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించకపోవడంతో పాటు పట్టుబడిన సమయంలో కిందిస్థాయి సిబ్బంది డంపింగ్ మాఫియా నుంచి కొంత మొత్తం వసూలు చేస్తూ విడిచి పెడుతున్నారు. దీంతో తమను ఎవరూ ఏమీ చేయరనే ఉద్దేశంలో పగటి సమయంలో కూడా డెబ్రిస్ మాఫియా ప్రభుత్వ స్థలాల్లో డంపింగ్‌ను ప్రారంభించారన్న ఆరోపణలున్నాయి.

డెబ్రిస్ డంపింగ్ స్థలాలు ఇవే..

కుత్బుల్లాపూర్, గాజులరామారం డివిజన్ పరిధిలో ఐడీపీఎల్, హెచ్‌ఎంటీ ప్రభుత్వ సంస్థలకు చెందిన వందలాది ఎకరాల ఖాళీ స్థలాలు ఉన్నాయి. వీటి వద్ద సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో డెబ్రిస్ డంపింగ్ ముఠాలకు వరంగా మారుతున్నాయి. చింతల్ నుంచి షాపూర్‌నగర్, అదే విధంగా షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్లేమార్గంలోని హెచ్‌ఎంటీ స్థలాలు, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకట్రామిరెడ్డినగర్, సంజయ్‌గాంధీనగర్‌లకు ఆనుకుని ఉన్న హెచ్‌ఎంటీ స్థలం, గాంధీనగర్ పారిశ్రామికవాడ ప్రాంతం నుంచి కూకట్‌పల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఐడీపీఎల్ ఖాళీ ప్రదేశాల్లో గుట్టలు గుట్టలుగా డెబ్రిస్‌ను డంప్ చేస్తున్నారు.

పర్యావరణంపై దుష్ప్రభావం..

ఖాళీ ప్రదేశాల్లో గుట్టలుగా డెబ్రిస్‌ను డంప్ చేస్తుండటంతో రోజుల తరబడి నిల్వ ఉండి వర్షాల పడ్డ సమయంలో తీవ్ర దుర్గంధం వ్యాపించడంతో పాటు దోమల వృద్ధికి కారణభూతమవుతున్నాయి. అదే విధంగా సిమెంట్, ఇతర కెమికల్ వ్యర్థాలు భూమిలోకి ఇంకడంతో భూగర్భ జలాలు కలుషితమవుతూ ప్రజారోగ్యంతో తీవ్ర ప్రభావం చూపుతాయని పర్యావరణవేత్తలు ఆందోళన వెళ్లిబుచ్చుతున్నారు.

క్లుప్తంగా

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నేడు మున్సిపల్ గ్రౌండ్‌లో ఇంటర్వ్యూలు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో సోమవారం జరిగే మెగా జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కార్యాలయంలో ఓ ప్రకటనలో కోరింది. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కొనసాగే ఈ జాబ్ మేళాలో 100 కంపెనీలు రానున్నాయని అన్నారు. పది వేలకు పైచిలుకు ఉద్యోగావకాశాలున్న నేపథ్యంలో యువత ఈ మేళాకు హాజరై ఉపాధి పొందేల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ జాబ్‌మేళాపై స్థానికంగా విస్తృతంగా ప్రచారం కల్పించి యువత వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రగతినగర్ 6వ డివిజన్ పరిధిలోని లేక్‌వ్యూకాలనీలో కార్పొరేటర్ మార్తా వాణిప్రసాద్ ఆధ్వర్యంలో శానిటరీ సూపర్‌వైజర్ బాలరాజ్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను జేసీబీతో తొలగించారు. కాలనీకి ఆనుకుని ఉన్న అంబీర్ చెరువుకు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో ఖాళీ ప్లాట్లలోకి తరచూ పాములు వస్తుంటం, పిచ్చి మొక్కలు పెరగడంతో ఈ విషయమై పలుమార్లు స్థానికులు కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మట్టి కుప్పలు, చెత్తను జేసీబీతో తొలగించారు. కాలనీవాసులు జేకే రావు, రంజిత్, భాస్కర్, కృష్ణంరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాల కూల్చివేత



ఎన్నా చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలిసిన కాంపౌండ్ వాల్‌ను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెలగడ్డ ఎన్నాచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన నిర్మాణాలను కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. కొన్ని రోజులుగా చెరువు ప్రాంతంలో నిర్మాణాలు చోటు చేసుకున్న విషయంపై ఫిర్యాదులు రావడంతో ఆర్‌ఐ రేణుక ఉన్నతాధికారులకు నివేదిక అందజేశానేజ ఆదివారం ఉదయం జేసీబీ సహాయంతో పోలీసు బందోబస్తు మధ్య వీఆర్‌ఏలు యాదగిరి, సత్యనారాయణ, నరసింహ ఈ కూల్చివేతల్లో పాల్గొన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో మరికొన్ని నిర్మాణాలు ఉన్నాయని, వాటిని త్వరలోనే కూల్చివేస్తామని రెవెన్యూ అధికారి రేణుక స్పష్టం చేశారు.

పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ప్రవేశాలు

గోల్కొండ: పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో 2023–24 సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమయ్యయని యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశాలు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐలోని వివిధ విభాగాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 6 తేదీ వరకు దరఖాస్తు గడువు ఉందని ఆయన తెలిపారు. httpr:iti.teanfa na.gov.in తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. వివరాలకు 98668 43920లో సంప్రదించాలని ఆయన కోరారు. తమ విద్యార్హతకు సంబంధించిన ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం, బోనోఫైడ్‌లను కూడా తమ దరఖాస్తుతో అప్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

వీధి కుక్క మృతికి కారణమైన డాగ్ క్యాచర్‌పై ఫిర్యాదు

పంజగుట్ట: వీధికుక్క మరణానికి కారణమైన జీహెచ్‌ఎంసీ డాగ్ క్యాచర్‌పై చర్యలు తీసుకోవాలని జంతు సంక్షేమ కార్యకర్త పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... అమీర్‌పేట, నాగార్జున నగర్‌లో నివాసముండే న్యాయవాది పి.పి.వర్ధనమ్మ కొన్ని సంవత్సరాలుగా జంతు సంక్షేమ కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ నెల 11వ తేదీన వారి కాలనీలో ఉన్న రెండు నల్లరంగు కుక్కలను జీహెచ్‌ఎంసీ డాగ్ క్యాచర్ క్యాచ్‌చేసి తీసుకువెళ్లాడు. వాటికి సర్జరీ చేసి 17వ తేదీన తిరిగి వదిలేశాడు. తీసుకెళ్లే సమయంలో ఎంతో ఆరోగ్యంగా ఉన్న కుక్కలు వదిలేసే సమయంలో నీరసంగా, నడవలేకుండా ఉన్నాయి. దీంతో వర్ధనమ్మ కుక్కలను ఆస్పత్రికి తరలించారు. ఈ నెల 19న ఆస్పత్రి నుంచి ఒక కుక్క చనిపోయిందని సమాచారం అందింది. మరో కుక్క కూడా తీవ్ర అనారోగ్యంతో ఉందని జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అవతార్ మెహర్ బాబా పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: యావత్ మానవాళికి ప్రేమ విలువలను పంచిన మహనీయుడు అవతార్ మెహర బాబా అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో అవతార్ మెహర్ బాబా హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో మెహర్‌బాబా పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. సాంస్కృతిక సాహిత్య సమ్మేళనాలతో కూడిన ప్రవచనాలను తెలుగులోకి అనువాదించి పుస్తకరూపంలో తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం మెహర్ భక్తులతో రవీంద్రభారతి ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం తలపించింది.

వేమన ఆంధ్ర భాషా నిలయాన్ని పరిరక్షించండి



దీనావస్థలో వేమన ఆంధ్ర భాషా నిలయం

నాంపల్లి: సమాజ శ్రేయస్సుకు దోహదపడిన విజ్ఞాన భాండాగారం వేమన ఆంధ్ర భాషా నిలయం నేడు ఆనవాళ్లు లేకుండా పోయాయి. ప్రస్తుతం ఆ నిలయం దీనావస్థకు చేరుకుంది. అందరికీ చదువు, విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో 1923లో ఈ సంస్థను నాంపల్లి బజార్‌ఘాట్‌లో నెలకొల్పారు. పదేళ్ల కిందటి వరకు వేమన ఆంధ్ర భాష నిలయం విశాలమైన ప్రాంగణంలో అలరారుతుండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా పోయింది. అందులోని గ్రంథాలు, పుస్తకాలు మాయమయ్యాయి. ఆ ప్రాంగణమంతా పరుల చేతిలోకి వెళ్లిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ దారిన వెళ్లే వారంతా పాడుబడిన బోర్డును చూసి ఓహో ఇక్కడ గ్రంథాలయం ఉండేదనుకుని ఆశ్చర్యపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా భాషావేత్తలు, సాహితీమూర్తులు, వేమన అభిమానులు, భాషా సాంస్కృతిక శాఖ అధికారులు మరుగునపడిన వేమన ఆంధ్ర భాషా నిలయాన్ని పరిరక్షించుకోవాలని కోరుతున్నారు.

అది జాబ్ మేళా కాదు.. 'ఎన్నికల' మేళా!

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్: తొమ్మిదేళ్ళుగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేస్తూ, ఎన్నికలు సమీపిస్తున్నాయని జాబ్ మేళాల పేరిట మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికి ఎమ్మెల్యే వివేకానంద్ సన్నద్ధమయ్యారని మాజీ ఎ మ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ఆరోపించారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్‌గ్రౌండ్‌లో ఈనెల 22న మేగా జాబ్ మేళా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో శ్రీశైలంగౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

- ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేయడానికా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రాలు అంగట్లో అలుగడ్డలెక్క అమ్ముకుని నిరుద్యోగులను నట్టేటా ముంచారని విమర్శించారు. 2018 ఎన్నికల సమయంలో కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.
- వీటన్నంటిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వివేకానంద్ ఎందుకు ప్రసావించలేదని మండి పడ్డారు. కేవలం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను పొగడటానికే ఎమ్మెల్యే అసెంబ్లీని వేదికగా చేసుకుని ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోనే ఎమ్మెల్యే నిరుద్యోగులు గుర్తొచ్చారని విమర్శించారు. తొమ్మిదేళ్లు ఏం చేశాడో ప్రశ్నించాలని కుత్బుల్లాపూర్ యువతకు ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఎమ్మెల్యే బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని శ్రీశైలంగౌడ్ అన్నారు.

రేషన్ డీలర్ల సమ్మెకు మద్దతు

ముషీరాబాద్: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూన్ 5 నుంచి సమ్మె చేస్తున్న రేషన్ డీలర్లకు మద్దతు ఇస్తున్నట్లు పీవైఎల్, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాశీనాథ్, కే.ఎస్ ప్రదీప్, బి.స్వరూప, సీ.హెచ్ శిరోమణిలు ఓ ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. 50 కేజీల రేషన్ బియ్యం బస్తా తరుగుతో వస్తున్న అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో సేవలు అందించి 99 మంది మరణించిన వారి కుటుంబాలను ఆదుకోలేదన్నారు. 17 వేలకుపైగా ఉన్న రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసరాలను అందించాలన్నారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



చినజీయర్ స్వామిజీ ఆశీర్వాదం తీసుకుంటున్న ఉదయలక్ష్మి తదితరులు

గన్‌ఫౌండ్రీ: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయలక్ష్మి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ మేరకు ఆదివారం చిన జీయర్ స్వామీని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఐదు సూత్రాలతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు తెలిపారు. అందులో ప్రధానంగా గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు.

బ్రాహ్మణ భవన్ ప్రారంభానికి తరలిరావాలి

సుల్తాన్‌బజార్: ఈనెల 31న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబోయే బ్రాహ్మణ భవన్‌కు అర్చక, ఉద్యోగులు వేలాదిగా తరలిరావాలని తెలంగాణ దేవాదాయ శాఖ జేఏసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి పిలుపునిచ్చారు. ఈ మేరకు బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి పాటు పడుతూ 2017లో 577 జీఓ ప్రకారం.. 5625 మంది ఉద్యోగులను గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ వాఖ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, జేఏసీ కన్వీనర్ పి.రవీంద్రాచార్యులు, అర్చక అధ్యక్షుడు చింతపట్ల బద్రీనాథ్, అర్చక వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర శర్మ, గ్రేటర్ అధ్యక్షుడు నాగరాజు శర్మ, కృష్ణమాచార్యులు, గంగు సత్యమూర్తి, సంతోష్, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న చౌరస్తాలు



అయోధ్యనగర్ చౌరస్తాలోని డివైడర్ మధ్య నాటిన యుఫోర్‌బియా మిల్లి మొక్కలు

కుత్బుల్లాపూర్: ప్రధాన చౌరస్తాల అభివృద్ధిలో భాగంగా ఐడీపీఎల్ చౌరస్తా, అయోధ్యనగర్ పరిధిలోని కృష్ణ కుంజ చౌరస్తాల వద్ద డివైడర్ల మధ్య ×యుఫోర్‌బి యా మిల్లిమొక్కలను ఆదివారం నాటారు. మధ్యలో విద్యుత్ పోల్స్ సెంట్రల్ లైటింగ్ సిస్టంతో ఈ మొక్కలను మధ్యలో నాటడంతో చౌరస్తా అందంగా ముస్తాబవుతోంది. ఇప్పటికే ఐడీపీఎల్ చౌరస్తా అభివృద్ధి పనులు తుది దశకు చేరుకోగా, అయోధ్యనగర్ చౌరస్తా కూడా వేగంగా పనులు చేపడుతున్నారు. త్వరలోనే అందుబాటులోకి తెచ్చే విధంగా వేగవంతంగా పనులు పూర్తి చేస్తున్నారు.

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు



ఐడీపీఎల్ చౌరస్తాలో చెట్లను కొమ్మలతో సహా నరికి వేసిన దృశ్యం

రంగారెడ్డినగర్: ప్రధాన చౌరస్తా పేరుతో పచ్చని చెట్లపై గొడ్డలి వేటు వేస్తున్నారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో ప్రధాన చౌరస్తాలను సుందరీకరించే పనులు కొనసాగుతున్నాయి. అయోధ్యనగర్‌లోని కృష్ణ కుంజ్ కాలనీ వద్ద, అదే విధంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఐడీపీఎల్ చౌరస్తాల వెడల్పుతో పాటు విశాలమైన పాదాచారులు నడకదారిని అభివృద్ధి చేశారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా ఐడీపీఎల్ చౌరస్తాలో వృక్షాలపై గొడ్డలి వేటు వేశారు. అసలే భగభగ మండుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ల్లని గాలినిచ్చే చెట్లను కొమ్మలతో సహా మొదలు వరకు నరికివేయడం విమర్శలకు తావిస్తోంది. అదే విధంగా చౌరస్తాలో కూడలిలో నాటిన మొక్కలకు సరిగా నీళ్లుపోయకపోవడంతో ఎండల వేడిమికి వాడిపోతున్నాయి.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జీడిమెట్ల: కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డినగర్‌కు చెందిన ఐలయ్య(50) దినసరి కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఐలయ్య కొన్ని రోజులుగా కడుపునొప్పి సమస్యతో బాధపడుతున్నాడు. శనివారం కడుపునొప్పి తీవ్రతరం కావడంతో ఇంట్లో ఉన్న చీమల మందు తాగాడు. అనంతరం విషయాన్ని తన సమీప బంధువుకు తెలియజేశాడు. దీంతో అతను ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించాడు. వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన ఐలయ్య చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు



నిజాంపేట్ శ్రీనివాసనగర్‌కాలనీలోని అయప్ప ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట్: దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మశ్రీ ఏవీ ఉన్నికృష్ణ నంబూద్రి, అరుణ్ గురుస్వామి, రాజన్ నంబూద్రి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యేతో పాటు నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, దుండిగల్ మున్సిపల్ చైర్మన్ కృష్ణవేణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

- మధ్యాహ్నం నిర్వహించిన అన్నసంతర్పణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రణయ యాదవ్, రాఘవేంద్రరావు, సురేష్‌రెడ్డి, గ్రామ పెద్దలు కొలన్ లీడర్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రమీలయాదవ్, కాసాని శిరీష, గాజుల సుజాత, రాజేశ్వరి, ఆవుల పావని, విజయలక్ష్మి, చిట్ల దివాకర్, బాలాజీ నాయక్, శ్రీనివాస్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, ఏనుగుల అభిషేక్ రెడ్డి, అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల శ్రీనివాస్, హరి, ఆది, తదితరులు పాల్గొన్నారు.
- ప్రగతియాత్రలో భాగంగా ఎమ్మెల్యే సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని దయానంద్‌నగర్, రాజులస్వామినగర్, సంతోష్‌నగర్‌లలో పర్యటించారు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం అప్పలనాయుడు, ఏఈ సురేందర్ నాయక్, స్థానిక డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వెంకట స్వామి, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి నివాళి



జగద్గిరిగుట్టలో నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, గడ్డమీది బాల్‌రాజ్



కొంపల్లిలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న భూపతిరెడ్డి, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్

కుత్బుల్లాపూర్: దేశంలో శాస్త్ర సంకేతిక విప్లవానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పునాదులు వేశారని.. ఆయన కృషి ఫలితమే నేడు ఐటీ రంగంలో దేశం దూసుకుపోతుందని టీపీసీసీ ప్రధాన కార్యదరశి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కందాడి సుదర్శన్‌రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి నిశాంత్‌రెడ్డి లు పాల్గొన్నారు.
- టీపీసీసీ ప్రతినిధి, మాజీ ఎంపీపీ కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లిలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్‌రెడ్డి, టేకుల ప్రవీణ్‌రెడ్డి, కోలన్ సత్తిరెడ్డి, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.
- జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జాయింట్ కో.ఆర్డినేటర్ గడ్డమిది బాల్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకలు జరిగాయి.



బాచుపల్లిలో వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి